కైవార్‌గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

Regd No M 1118

సంపుటం 46 సంచిక 132

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

3/9/82

శుక్రవారం 7-8-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఉబ్బసము

ఎన్నాళ్లనుండి ఉన్నదీ, ఎన్నిరీతుల ఉన్నదీ తగినంత విచారణకు, పూర్తి వివరణకు కూడా సందేహం గలదు. చాల మంది రోగులలో పరీక్షకు వారి సమ్మతించుచున్నారు. దీనికు అన్ని మూలలనుండియూ ప్రశంసా పత్రములు వస్తున్నవి. పిటరేరకు, వెంటనే ఉచితం.
కల్పతరు ఫార్మసీ (Regd) రాజమండ్రి

భారత పాకిస్తాన్‌ల ఆర్థిక వివాదాలు పరిష్కారమయ్యే అవకాశం

పరకట్నాల నిషేధం బిల్లు అమలులో సహకారం

కేంద్ర న్యాయశాఖమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 6. పరకట్నాల నిషేధపుబిల్లును పార్లమెంటు ఆమోదించిన అనంతరం అమలుచేయడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందని ప్రజలకు న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ విజ్ఞప్తిచేశారు.

కట్నాలివ్వడాన్ని, పుచ్చుకోవడాన్ని ఈ బిల్లు నిషేధిస్తోంది అయితే వివాహాలలో ఆదరప్రకోరం ఇచ్చే వస్తువులకు మరణ మైందర్ లేక బహుమతులకు ఇచ్చేందుకు ఈ బిల్లు అంగీకరిస్తోంది కాని ఈ బహుమతుల విలువ రెండువేల రూపాయలకు మించరాదని నిర్దేశిస్తోంది కట్నాలు ఇచ్చినవారికీ, ఇవ్వజూపినవారికీ ప్రోత్సహించినవారికీ, పుచ్చుకున్నవారికీ అరువేలవరకు కారాగారశిక్షను గాని, ఐదువేలరూపాయల వరకు జరిమానాగాని, లేక రెండు శిక్షలూగాని విధించవచ్చు.

ఈ బిల్లును పార్లమెంటు పరిశీలన కంటూనికి పంపాలని న్యాయశాఖా మంత్రి కేదార్ లాల్ సభలో ప్రతిపాదించారు. ఈ బిల్లును శ్రీయుతులు పార్వతీ కృష్ణన్ (కమ్యూ), శ్రీ ఎం. కె. జాజీ యేయ (జనసంఘం), రాజీ మంజూలా దేవి (కాం) సమర్థించారు. కేంద్రమంత్రి మంత్రి శ్రీ మహావీర్ త్యాగి (కాం) దీనిని ప్రతిపాదించారు.

కట్నాల పాంక్షిక దురాచారమనీ, దీనిని పూర్తిగా నిర్మూలించాలనీ బిల్లును సమర్థించినవారన్నారు. అయితే న్యాయపరంగానే, దీనివలనటంలేదు ఈ కట్నాల కల్ల బాధపడుతున్నారు.

పాంక్షిక దురాచారాలను, కానూనులు న్యాయాలు అరికట్టలేవనీ, ఇందుకు తగిన విధంగా ప్రజాభిప్రాయాన్ని మార్చవలసి శ్రీ త్యాగి అన్నారు.

ఈ చట్టాన్ని ఉల్లంఘించినవారికి ఇంకా అధికశిక్షలు విధించాలనీ, ధన సంపదలు జరిమానా చెల్లించి తప్పించుకోవడంలా జరిమానాతోపాటు కారాగారశిక్షను కూడా విధించాలనీ శ్రీమతి పార్వతీకృష్ణన్ అన్నారు.

కట్నాల నిషేధమంటే వ్యక్తిగత విషయాలలో ప్రజలను నిర్బంధించినట్లు చేయడంవల్ల సాధించవచ్చునని, ఇందుకు ప్రత్యేకం కానూనం చేయకపోతే అవసరంలేదనీ శ్రీ త్యాగి అన్నారు.

అధినాయక సమావేశం

జెనీవా, ఆగస్టు 6: ఈ సంవత్సరం ఆఖరులోగాని, 1960 ప్రారంభంలోగాని బ్రిటిష్, అమెరికా, ఫ్రెంచి, రష్యా అధినేతల సమావేశం జరగవచ్చునని సమ్మేళనానికి తగిన అవకాశాలున్నాయని ఇక్కడ విదేశాంశ మంత్రుల సమావేశంలో పాల్గొంటున్న బ్రిటిష్ ప్రతినిధివర్గం అధికారయుతంగా వెల్లడించింది

గోదావరివరద

దవళేశ్వరం ఆనకట్టపై 118 అడుగుల నీరు

పరకాపురం, ఆగస్టు 6: గోదావరికి వరద వచ్చింది. ధవళేశ్వరం ఆనకట్టపై 118 అడుగుల నీరు ఉన్నది. వరద మట్టం 14 అడుగులవరకూ పెరిగితేనే అంత అంతరాయం కలగకపోవచ్చు అంత అంతరాయం కలగకపోవచ్చు అవసరం లేదు.

పూర్వపు జిల్లా ప్రాంతంలో పరకాపురం రాజమండ్రి పరకట్టలకు ఇంత వరకూ మరమ్మతులు జరగలేదు ఆ ప్రాంతంలో పరకట్ట జలమయంగా, ఉండడం పరకాపురం ప్రజలకు కలంలో చాలా అంతరాయం కలిగించింది. పరకట్టకు ఆ ప్రాంతంలో మరమ్మతులు జరిపించి, ఎక్కువ పెంచవలసి ఉన్నదని రెవిన్యూ పబ్లిక్ వర్క్స్ శాఖ ఉద్యోగులు పరకట్టకు కొంచెం కొన్నారు ప్రభుత్వం వెంటనే తగు శ్రద్ధతీసుకుని మరమ్మతులు జరిపించడం అవసరం.

(స్వ వి)

తుంగభద్ర ఎగువ కాలవ

త్వరలో మొదటిదశ నిర్మాణం

హైదరాబాద్, ఆగస్టు 6: ప్రణాళికా సంఘం మంజూరుచేసిన విధంగా తుంగభద్ర ఎగువ కాలవ మొదటిదశ నిర్మాణం వెంటనే ప్రారంభిస్తామని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ కె. వి. పరసింగరావు చెప్పారు.

నిన్న శాసనసభలో శ్రీ కొల్లా వెంకయ్య (కమ్యూనిస్టు) ప్రశ్నకు సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మైసూరు ప్రభుత్వము కొంచెం త్రవ్వకమునకు సంబంధించి 31 కోట్లు ఇస్తు అయ్యే వుంటే మొదటిదశ 1957 లో ప్రణాళికా సంఘమునకు పంపినట్లు మంత్రి తెలియజేశారు అయితే ప్రణాళికా సంఘం తృతీయ ప్రణాళికలో పూర్తిగా ఆ మొత్తం కేటాయించడం కుదిరినట్లు విడిగా పట్టాలని చెప్పారన్నారు.

ఆ ప్రకారం వివరణలో ప్రణాళికలో ఈ పథకమునకు రెండుకోట్లు కేటాయించటం జరిగిందని మంత్రి తెలియజేశారు

మొదటిదశ విషయానికి ఇంజనీర్లకు సలహాలు ఇచ్చే నిమిత్తం కాగ్రెస్ నిర్వాహకులు మండలి ఒకటి ఏర్పాటుచేయడం ఎంతవరకు సాధ్యమవుతుందని శ్రీ కొల్లా వెంకయ్యకు పబ్లిక్ వర్క్స్ మంత్రి తెలియజేశారు.

ఈ సంఘం సంబంధించి రెండు పార్టు ప్రాజెక్టు ప్రాంతం త్రివిధిచేసి, అధికారులకు నివేదిక సూచిస్తుంది అవసరమైతే.

టిబెట్టులో భారత ద్రవ్యం చలామణి

అక్రమం అని చైనా ఉత్తర్వు: లోక్‌సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6 టిబెట్టులో భారతదేశ ద్రవ్యం, టిబెట్టు ద్రవ్యం అంటే కరెన్సీ ఇక ఎంతమాత్రం చెల్లదని చైనా అధికారులు ప్రకటించారని, ఇది చైనా-భారతదేశాల 1954 లో చేసుకున్న ఒప్పందానికి పూర్తిగా విరుద్ధం అని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

అయితే చైనా అధికారుల ఈ ఉత్తర్వు ఇంకా అమలులోకి వచ్చినది, లేదని తెలియలేదని అయన తెలియజేశారు

టిబెట్టులోని భారత వ్యాపారసంస్థలు చాలా కష్టపడవలసి వస్తున్నదనీ, అక్కడ అల్లర్లు జరిగిన అనంతరం నుంచి టిబెట్టులో భారతదేశం వ్యాపారము తగ్గిపోతున్నదని ప్రధాన మంత్రి దృష్టిపరచారు.

ఈ విషయాలను గురించి చైనాకు తాము తెలియజేశామనీ, అయితే ఇందులో చిల్లర విషయాలను గురించి తప్ప, పెద్ద విషయాలను గురించి, వారిదగ్గర నుంచి ఇంతవరకు ఎటువంటి సమాధానమూ రాలేదని సూచా ప్రధాన మంత్రి తెలియజేశారు.

టిబెట్టులో భారత వ్యాపారస్తుల స్వేచ్ఛగా తిరగడానికి వీలుకున్నదా, లేదా? చైనావారు వారిని నిషేధిస్తున్నారా? అని శ్రీ కాంత సింహా అడిగారు.

శ్రీ నెహ్రూ ఇట్లా సమాధానం ఇచ్చారు "సూటూటలాగా నే కర్రీలు లేకుండా రెండుమూడు మైళ్లు దాటి తిరగకూడదు పైగా, రకరకాల వ్యాపారాలు చేసుకుని కచ్చే ఇబ్బందులు కూడా కొన్ని వున్నాయి"

శ్రీ కొత్త భారతదేశం కర్రలను, నేపాలీ కర్రలను వేరుచేసి చూడటం అంటూ ఏమున్నా వున్నదా?

శ్రీ నెహ్రూ: అక్కడ నేపాలీ కర్రలు అట్టేమంది లేరు అందువల్ల నేను పెద్దగా ఏమీ చెప్పలేను ఒక్కొక్కసారు వారిని కూడా చూస్తుంటే పుండు వచ్చు అంతమాత్రం చేత ఏదో కష్టపాలం చూపిస్తున్నారనుకోకండి

శ్రీ కె. ఆర్. చారి: మన వ్యాపార ప్రతినిధిని తిరిగిపోయి ఇంకా వారి సంగా రక్షణకు ఏంగుకు జరిగిందో చెబుతారా?

శ్రీ నెహ్రూ అది అట్లాగే జరిగింది వచ్చిన టిబెట్టులో పుట్టిన మన వాణిజ్య ప్రతినిధి ఒకవారిని పోగా, ఆదానిని పోకూడదని, ఇంకా కనుగుండ రావలసిందని చైనావారు తెలియజేశారు అంగుకల్ల అయన వెనక్కు, ముంగుకు కొన్ని నాళాలు పర్యటనం సాగించవలసి వచ్చింది.

శ్రీ దిగేశ్ సింగ్ వేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, గియాంట్సే మన వ్యాపారపు ఏజన్సీ భవనం పునర్నిర్మాణపు పనులను అవసరమైతే గా చైనా అధికారులు ఉత్తర్వు చేశారని, 1954 లో జరగలకల్ల మొదటి భవనాలు పెట్టినగా ఈ మరమ్మతు అవసరమైందని, ఈవిషయాన్ని సూర్పీ పంపిలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగిన అనంతరం చైనా అధికారులు మరమ్మత్తులకు అంగీకరిస్తూ, ఆ భవనాలు మన పరిపాలనలోనే వుండాలనిగాని వారి రాజముద్రలకు అడ్డుకాకూడదని షరతులు పెట్టారని, పని పని అక్కడివున్న మనవాళ్లలో పని ప్రారంభం చేయించడగా, ఇప్పుడు తిరిగి ఈ ఉత్తర్వులు వచ్చాయని ప్రధాన మంత్రి తెలియజేశారు

కనుక లూ భవన నిర్మాణంవల్ల ఎటువంటి సమస్యా జరగదని చైనావారికి మనం హామీ ఇచ్చివున్నాము అంటే గాక, రెండుదేశాల ఇంజనీర్లు కలిసి, ప్లాను ను పరిశీలించి, అమోదించిన తర్వాత పని జరిపిస్తామనికూడా వారు అంటే ఇంకా చైనావారి దగ్గరనుంచి జవాబు ఏమీ రాలేదూ అనికూడా అయన చెప్పారు.

పారిస్, ఆగస్టు 6 అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఇక్కడనుంచి రావడానికి జనరల్ డి గాల్ రెండు రేడియోలు - ఆగస్టు 27, సెప్టెంబరు 8-మూడింటికాలనికి తీసుకున్నట్లు తెలిసింది.

ఇటీవలి చర్చలలో పాతపట్టుదలలు సడలినవని శ్రీ మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6. పాకిస్తాన్ భారతదేశాల మధ్య ఇటీవల జరిగిన ఆర్థికసమాలోచనలవల్ల ఏం మేలు జరిగినా, జరగకపోయినా, పూర్వంవున్న పట్టుదలలు సడలాయని, వ్యవహారం కొంచెం ముందుకు కదిలిందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ఈ పాకిస్తాన్ రెండుదేశాల ఆర్థిక మంత్రులు కలుసుకొన్నప్పుడు, సంతృప్తికరమైన ఒప్పందం కుదరగలదని తాను ఆశిస్తున్నట్లుగూడా అయన తెలియజేశారు.

ఆర్థిక సమస్యల్లో భారతదేశం పాకిస్తాన్‌కివ్వవలసిన చిల్లర చిక్కులను తేల్చకోడం చేరిన అయినా, విభజన సమయం విషయంలో మాత్రం తగాదా మరో కక్షకు అయినదని, ఇందులో ఒక దమ్మిడీకూడా పాకిస్తాన్ చెల్లించ లేదని అయన అన్నారు.

కనుక అప్పు విషయంలో మీరు ఒక ఏర్పాటు చేసుకోవాలి: ఆ మొత్తం ఎంతో తేల్చవలసివుంటే గాని, సంతృప్తికరంగా పరిష్కారం అంటూ కుదరదు" అనిగూడా అయన చెప్పారు.

శ్రీ మొరార్జీ ఇంకా ఇట్లా చెప్పారు: మన రెండుదేశాల ప్రభుత్వాలు ఉద్యోగులు పూర్వపు, అనేక విషయాలలో పోయి, మొదట కయాదుచేసిన అంశాలను గురించి కలిసి చర్చించి ఒక అభిప్రాయానికి వచ్చారు. ఉన్న కొన్ని వ్యత్యాసాలను ఇంకేమంటే, కూడా తగ్గించడం, చేసి పరిశీలిస్తూ పూర్తిచేయడం, పూర్తిచేశారు. కనుక అంశాలను గురించి రెండుదేశాలు జాగ్రత్త తగ్గించేసి, వాటినికరం ఏమిటో తేల్చాలని అనుకున్నాము ఇట్లా చేస్తే కొన్ని మొత్తాలు, ఏవో అంశాలు తేలి, ఈ సమస్యలను గురించిన కరిష్కారం మరికరం అవుతుంది. ఈ సమస్యలూ జరగాలనే మేము అనుకున్నాము.

కనుక్కొన్న జరిగిన ఆర్థిక మంత్రుల సమావేశంవల్ల కంటే ఫలితం కల్గలేదన్న నిస్పృహ అవసరం. తగిన నిధులాలు, అమోదాలు, తీసుకోవడం ఒప్పందాలు కుదరవు. ఈ మొత్తం అంతగురించి అతిశయోక్తులు కల్పించడానికి అవసరమైన విషయాలు ప్రాముఖ్యం ఇవ్వవలసిన అవసరం లేదు, ఈ సమస్యల్ని సమర్థంగా పరిష్కారం అవుతాయి.

కాలుదారిచట్టం

హైదరాబాద్, ఆగస్టు 6: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఇవ్వాళ హైదరాబాద్ కాలుదారి వ్యవస్థపాయి ధ్యానులు కట్టడానికు ఆంధ్రప్రదేశ్ సవరణ బిల్లును ఆమోదించారు.

రెవిన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రతిపాదించిన ఈ బిల్లును శ్రీ కె. యస్. వరదాచారి, శ్రీ టి. శ్రీనివాసరావు శ్రీ కె. ఆర్. చారి ప్రతిపాదించారు. మంత్రి అంగీకరించలేదు. అన్నీ తిరస్కరించబడినట్లు సభాపతి ప్రకటించారు.

ఈ సవరణలిల్లు ఫలితంగా సెక్షన్ 44 క్రింద వ్యవస్థ నిమిత్తం ధ్యాన్యాలు ప్రత్యేకించిన ధ్యానాలను కలుపుకోవడం కాలుదారులకు కొనగోలు అధికారం ప్రయాణికులకు నిలుపుకుంటారు.

1960 తర్వాతకూడా పెడ్యూల్డ్ తెగలకు ప్రాతినిధ్యం

ప్రభుత్వం త్వరలో నిర్ణయించే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 6. షెడ్యూల్డు కులాలకూ, జాతులకూ పార్లమెంటులోనూ, శాసనసభలలోనూ స్థానాలు ప్రత్యేకించే పద్ధతి 1960 తర్వాతకూడా వుండాలా అన్న విషయాన్ని భారతప్రభుత్వం త్వరలో నిర్ణయించబోతున్నట్లు తెలిసింది.

శాసనాలని నిర్ణయించేటట్లయితే అందుకు రాజ్యాంగాన్ని సవరించవలసి వుంది కాని సంబంధించినబిల్లు పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ప్రతిపాదించవచ్చు ఒకవేళ అది సాధ్యంకాకపోతే వచ్చేసమావేశంలో తప్పదు

రాజ్యాంగం అమలులోకివచ్చిన తరువాతనుంచి పదేండ్ల పాటు ఈ ప్రత్యేక స్థానాలపద్ధతి వుండాలని రాజ్యాంగంలోవుంది అంటే ఈ గడువు 1960 జనవరి 26 తో తీరిపోతుంది.

షెడ్యూల్డుకులాల, జాతుల ప్రతినిధులు ఈ ప్రత్యేక సౌకర్యం ఇంకా కొంతకాలం వుండాలని కోరుతున్నారు మొత్తంమీద ప్రభుత్వం కూడా ఇందుకు అనుకూలంగానే వున్నట్లు కనపడుతుంది అందుచేత ఈ సౌకర్యం ఇంకొంతకాలం వుండాలన్నదే నిర్ణయం కావలసివున్నదని అనుకోవచ్చు

పార్లమెంటుకూ, రాష్ట్ర సభలకూ మళ్ళీ ఎన్నికలు జరగవలసివుంది. 1962 లో అయితే, వచ్చేజనవరికాకపోతే రాజ్యాంగాన్ని సవరించటం జరగకపోతే, ఆ తర్వాత జరిగే ఎన్నికలన్నీ ప్రత్యేక స్థానాల పద్ధతిలేకుండానే జరగవలసి వుంటుంది ఇప్పుడు కేరళ రాష్ట్రపతి పరిపాలనంక్రిందికి రావటంతో అక్కడ ఎన్నికలు 6 నెలల్లో కాకపోతే ఏడాదిలో జరగవలసివుంది అంగుచేత ఈ విషయానికి ఇప్పుడు తొందరవచ్చింది

శాసన సభ్యులద్వారా విన్నపాలు

ప్రభుత్వ ఉద్యోగులపై నిషేధం

హైదరాబాద్, ఆగస్టు 6: ప్రభుత్వ ఉద్యోగులు తమ ఇబ్బందులను శాసన సభా సభ్యులద్వారా తెలుపుకోవటకు వీలులేదని ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసింది.

శాసన పరిషత్‌లో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానం ఇస్తూ ముఖ్య మంత్రి పై విషయం వల్లడించారు.

వరదబాధితుల సహాయనిధి

వివిధ ప్రాంతాలకు రు 85 వేలు బట్వాడా

హైదరాబాద్, ఆగస్టు 6: అస్సాం రాష్ట్రం, ఆంధ్ర ప్రదేశ్‌లలోని వరద బాధితుల సహాయార్థం రాష్ట్రీయ వరద బాధితుల సహాయ సంఘం రు 85 వేలు వసూలుచేశారు ఈ మొత్తమును ఆ యా ప్రాంతాలకు బట్వాడా చేశారు.

అక్టోబరునాటికి కేరళ ఎన్నికలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6: ఆర్టికల్ 356 లో పేర్కొన్న అత్యవసర రెండేళ్ల కాలాలు లోగో, కేరళలో ఎన్నికలు జరగవచ్చునని ఇక్కడ అధికారులు చేసుకుంటున్న అంతరాలనుబట్టి తెలుస్తున్నది.

ఓటర్ల జాబితాలను గురించి పరిశీలన పని నిమిత్తంగా ఎన్నికల జరపడం ఆలస్యమే, అక్టోబరులోనే ఎన్నికలు జరుగుతాయి. పరిశీలన పూర్తయినందువల్ల అక్కడి రాజకీయ పక్షాలు కోరినే ఆ ఎన్నికలు మొదలు కావచ్చని ఇంకా రెండుమాసాలు ఆలస్యం అవుతుంది

ఈ వ్యవహారాన్ని సూర్పీ కేరళలో అధికారులతోను, రాజకీయ పార్టీలతోను మంతనాలు జరపడంకోసం చీఫ్ ఎన్నికల కమిషనర్ శ్రీ కె. వి. సుందరం త్రివేంద్రానికి వెళ్లారు

హైదరాబాద్, ఆగస్టు 6: మెదక్ జిల్లా, అంగోల్ తాలూకా కోగిపేట పారిజనుల స్థానిక అంజనేయ గుడిలో ప్రశాంతంగా ప్రతిష్ఠించినట్లు తోగిపేట నుండి అందిన వర్తమానంద్వారా తెలుస్తున్నది

ఇతః పూర్వమే కొన్ని కొన్ని నియోజకవర్గాల తాలూకు ఓటర్ల జాబితాలను పరిశీలనచేసి ప్రకటించారు ఇంకా కొన్ని నియోజకవర్గాల మిగిలి వున్నాయి. అక్కడి ప్రతిపక్షాలు, ఈ జాబితాలు పరిగ్గా తయారుకాలేదని ఫిర్యాదులు చేస్తున్నాయి. అందువల్ల ప్రభుత్వం పర్యవేక్షణం పొగిందవలసి వుంటుంది. అది పూర్తి కావాలంటే, ఎన్నికలు కొంచెం ఆలస్యంఅవుతాయి

హైదరాబాద్, ఆగస్టు 6: మెదక్ జిల్లా, అంగోల్ తాలూకా కోగిపేట పారిజనుల స్థానిక అంజనేయ గుడిలో ప్రశాంతంగా ప్రతిష్ఠించినట్లు తోగిపేట నుండి అందిన వర్తమానంద్వారా తెలుస్తున్నది

* కాపూటీ కలలుగన్న ఈ స్వతంత్ర భారతదేశంలో అస్పృశ్యతా నిర్మూలనా అశనిపాతమేనా?
* న్యాయశాస్త్ర గ్రంథాలను సంస్కరించినంతగా మనం మన హృదయాలను సంస్కరించుకున్నామా?
* విమల్ రాయ్ నిర్మించిన "సుజాత" చిత్రం చూస్తుంటే యిటువంటి ప్రశ్నల అనేకం మనలో ఉత్పన్నమౌతాయి.

విమల్‌రాయ్ ప్రొడక్షన్స్
ఈ రెండవ చిత్రం
"సుజాత"
నూతన * సునీల్‌దత్ * శశికళ
దర్శకత్వం: విమల్‌రాయ్ | సంగీతం: యస్ డి బర్మన్
7 8 1959 శుక్రవారంనుండి
విజయవాడ - శేషమహల్
రాజమండ్రి - శ్రీ కృష్ణాలో
త్వరలో: విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, నెల్లూరు —చిత్రారిలీజ్



నల్లపరెడ్డి బ్రదర్స్, 28, కోదండరామయ్య స్ట్రీట్ రోడ్డు, మద్రాసు-24.

139 జపాన్ దేశ లక్షుపరిమాణం కుటిర పరిశ్రమల పుస్తకము రు. 8 Anand Book Depot, Durgiana, (6) Amritsar

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

నిజాయితీ ఆర్థికము మచిలీపట్నం

శ్రీ కృష్ణ సన

బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, యీ సాలుకు తేదీ 30-6-59 దినితో అంతమైనట్టి ఆర్థికసంవత్సరానికి 7% (పన్నులు) కలుపుకొని డివిడెండు ప్రకటించినది, కంపెనీ జాయింట్ స్టాక్ కంపెనీ చట్టం ప్రకారం ఈ డివిడెండు ఆగస్టు 26-వ తేదీ బుధవారం మొదలు పెట్టబడును. 5-వ తేదీ నిలిపివేసిన తరువాత శేరుదారులకు కలిసి, మూడు యంపబడును.

తేదీ 30-6-59 దినితో అంతమైన సెకండ్ సాలు డివిడెండు, బాటా బాండ్లకు, వారి బాకీ నిజమైనట్టి ఆధ్రసులకు చెల్లింపబడు 7-వ తేదీన తేదీ జ సమీపమునకు పంపబడును. బాటా బాండ్లు ఆధ్రసులలో మార్పులు వున్నతో వెంటనే తెలుపగోరుచున్నాము.

టి. ఆర్. ప్రసన్న

సెంట్రల్ ఆఫీసు, మచిలీపట్నం।

ప్రాద్దుటూరు దేశ సుపత్రపు కోర్టులో

O. P. No. 11/1959

పిటిషనరు. నిట్టూరు తూర్పురాజు పాపిరెడ్డి ప్రాద్దుటూరు, తాలూకా కాపేశ్వరం గ్రామం నివాసస్థలం.

యీ కింద సంతకములో పిటిషనరు, తేదీ నిట్టూరు సుబ్బమ్మ ప్రాద్దుటూరు కేవలం ఘనాదర్శిగాయిన అంతు కాపేశ్వరం గ్రామం నివాసస్థలం. ఇతరులు అనుకూలంగా పిటిషనరు పెట్టిన పిటిషను ప్రకారం ఈ కోర్టు వారు ఆజ్ఞ ఇచ్చినది ఏమనగా ఈ పిటిషను తేదీ నుండి 15 రోజులు లోపల ఈ కోర్టు వారి ఆఫీసులో ఎవరైనా అభ్యంతరం చెప్పదలచినట్లయితే అభ్యంతరం చెప్పవలెను. లేకపోతే ఈ పిటిషను ఏకపక్షముగా విచారణ జరిపి తీర్పు ఇవ్వబడును. ఈ ఆజ్ఞ ఈ తేదీన ఇవ్వబడినది.

ఎస్. కృష్ణారెడ్డి బి.ఎ, బి.ఎల్

పిటిషనరు తరుపున అడ్వకేటు,

లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సౌత్ జోన్ - మద్రాసు

నిలాయలో కేవలమే ఫ్లాట్ నిర్మించు మీద మెంబరుగా అంతకన్నా కట్టుబడు శ్రీ ఇంది సంతకముదారుచే పెండింగు కారణమునకు ప్రమాణపత్రములు నీవు పరిశుభ్రపరచుకొనుటకు ఈ కార్యాలయంగా పైన పేర్కొనబడిన నిలయమందు పెండింగు ఫ్లాట్ కొనుటకు వీలు కలదని తెలియజేయబడినది. ప్రమాణపత్రము నష్టపోయినట్లయితే ఎక్కువ వివరములకు ఈ సంస్థ వారి ఆఫీసులో సంప్రదించగలరు.

ఎస్. కృష్ణారెడ్డి, ఎం.ఎ, బి.ఎల్ పిటిషనరు తరుపున అడ్వకేటు,

టాగూర్ శత వార్షికోత్సవాలు

విశాఖపట్నానికు విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 6 రవీంద్రనాథ్ టాగూర్ శతవార్షికోత్సవాలను తగు విధంగా జరుపదానికి మద్రాసు టాగూర్ కమిటీ నుండి 15 వ తేదీ నిర్జరిగిన సమావేశంలో టాగూర్ శతవార్షికోత్సవ సంఘం ఏర్పాటుచేయడమైనది. ఈ సంఘానికి భారత ప్రభుత్వ ఆదాయ పారవ్యయాలశాఖ మంత్రి శ్రీ టి. వి. గోపాలరెడ్డి పోషకులుగాను, మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారు ఆధ్యక్షులుగాను ఉండగా ఉపాధ్యక్షులుగా భారత తపాలా ఉపాధ్యాయులు డా॥ ఎస్. రాధాకృష్ణన్ కూడా పోషకులుగా ఉండానికి అంగీకరించారు.

శతవార్షికోత్సవాలలో సమావేశాలు, పాటల ప్రదర్శనాలు, నవీన నృత్యాలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించుటకు తీర్మానించారు. టాగూర్ సాహిత్యానికి సంబంధించిన ఒక గ్రంథాన్ని ప్రతిదివర్గానికి ఇచ్చుటకు తీర్మానం

పాకిస్తానీల దౌష్ట్యం

133 మంది భారతీయుల అపహరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 6: గతసంవత్సరం సెప్టెంబరునెలలో నెహ్రూ - నూన్ ఒప్పందం కుదిరినతరువాతి, తూర్పు బెంగాల్ సరిహద్దులలో పాకిస్తానీయులు 188 మంది భారతీయులను అపహరించారని విదేశీ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ఈవేళ లోక్‌సభలో విల్లడించారు.

ఈ అపహరింపబడిన 188 మంది భారతీయులలో 80 మంది విడుదలయ్యారనీ, మిగతావారు, ఏవో నేరాలకు విచారణలో ఉన్నట్లు తెలిసిందనీ, శ్రీమతి, మీనన్ శ్రీ వాజ్‌పేయి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నెహ్రూ-నూన్ ఒప్పందం ప్రకారం అక్రమంగా ప్రజలను సరిహద్దుకు రెండు వైపుల ఆరెస్టుచేసిన 24 గంటలలో విడుదలచెయ్యాలి. ఈ ఒప్పందాన్ని పాకిస్తానీ అధికారులచేత అమలుజరిపించేందుకు భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయనీ, ఈ కృషి కొంతవరకు ఫలించిందనీ ఉపమంత్రి తెల్పారు.

డాకీ ప్రాంతంలో కాల్పుల విరమణ ఒప్పందం

న్యూఢిల్లీ, ఆగస్టు 8: అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని డాకీ ప్రాంతంలో కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు ఇంతవరకు సమాచారం అందలేదని ఇక్కడి అధికార వర్గాలద్వారా తెలిసింది.

గతనెల 28 వ తేదీన కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్తానీ సైనికదళాలు అల్లకల్లోలం చేసినందున, ఈ వారంలో మళ్లీ ఒక ఒప్పందం చేసుకున్నట్లు నిన్న షిల్లాంగ్ నుంచి వార్తలువచ్చాయి.

డాకీ ప్రాంతంలో మళ్లీ కాల్పులు

షిల్లాంగ్, ఆగస్టు 4: రెండవసారిగా గత ఆదివారంనాడు చేసుకున్న ఒప్పందాన్ని భగ్నపరుస్తూ, పాకిస్తానీ సైనికదళాలు నిన్న భూభాగంలోని అంకీ గ్రామంపై మళ్లీ కాల్పులు జరిపాయని ఈవేళ ఇక్కడి అధికారవర్గాలద్వారా తెలిసింది.

ఖాసీ, జైంతియా కొండ ప్రాంతాల డిప్యూటీ కమిషనరు, సిల్హెట్ డిప్యూటీ కమిషనరు ఆదివారము మధ్యాహ్నం గం 12-30 లకు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నారు. ఆ తరువాత 18 గంటలయినా గడవకముందే పాకిస్తానీ సైనికదళాలు యీ ఒప్పందాన్ని భగ్నంచేశాయి.

డాకీ సరిహద్దు రక్షక కేంద్రంనుంచి అందిన అధికారవార్తలనుబట్టి, బోమ్మారం రాత్రి గం 1-30 లకు పాకిస్తానీ సైనికదళాలు భారత భూభాగంలోని అంకీ గ్రామంపై మూడువైపుల, డాకీపై ఒకవైపు కాల్పులు జరిపాయని తెలిసింది. భారత రక్షకదళాలు ఈ రెండు సందర్భాలలోను తిరిగి కాల్పులు జరపలేదనికూడా తెలియవచ్చింది.

పాకిస్తానీ సైనికదళాలు ఒప్పందాన్ని భగ్నపరచినందుకు ఖాసీ, జైంతియా కొండల ప్రాంతం డిప్యూటీ కమిషనరు, పాకిస్తానీ డిప్యూటీ కమిషనరుకు నిరసన తెల్పారు.

మహిషాసన్ ప్రాంతంలో పాకిస్తానీ కాల్పులు

కరీమ్‌గంజ్, ఆగస్టు 4: ఇక్కడకు పడుమైళ్ళ దూరంలోని మహిషాసన్ ప్రాంతంలో నిన్న రాత్రినుంచి పాకిస్తానీ సైనికదళాలు కాల్పులు జరుపుతున్నాయి.

ఈ కాల్పులు సాయంత్రం గం7-30 లకు అప్రేరితంగా ప్రారంభమై, అర్ధరాత్రికి తీవ్రతరంఅయ్యాయని అధికార వర్గాలద్వారా తెలిసింది.

జూలై 14 వ తేదీనుంచి ఈసరిహద్దున పరిస్థితులు ప్రశాంతంగానే ఉన్నాయి.

సరిహద్దు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల సమావేశం

కలకత్తా, ఆగస్టు 4: నెహ్రూ లియాఖత్ ఆలీ ఒడంబడిక అనుసరించి మూడు సంవత్సరాల తరువాత ఈ నెల 17, 18 తేదీలలో మళ్లీ పశ్చిమబెంగాల్, అస్సాం, త్రిపుర, తూర్పు పాకిస్తాన్ రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు ఇక్కడ సమావేశం కానున్నారని ఈవేళ తెలిసింది.

ఢాకాలోని భారత డిప్యూటీ హైకమీషనర్ శ్రీ త్రివేది, కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమీషనర్ శ్రీ అహమ్మదాలీ కూడా ఈ సమావేశానికి హాజరవుతారు.

487 మంది దొంగలు ఇస్లాం తిరుగుబాటుదారుల వధ

జకార్తా, ఆగస్టు 4: సెలిబెస్‌కు నైరుతి దిశలోని సెలజార్, జావా ప్రధానద్వీపానికి తూర్పుగా ఉండే నీసీయా సైనికదళాలు 487 మంది దొంగలు ఇస్లామిక్ తిరుగుబాటు దారులను వధించి, 80 మందిని ఖైదీలుగా పట్టుకున్నట్లు ఈవేళ సైనికదళాల ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

ఇండోనీషియాలో కుతి ప్రధానమైన ప్రభుత్వాన్ని కూలద్రోసి, దారులు ఇస్లామిక్ తిరుగుబాటుదారుల అధీనం.

కెన్యాలోని భారతీయులు

ఆఫ్రికన్‌నాయకుడు శ్రీ మబోయా హామీ

నైరోబి, ఆగస్టు 4: భారతదేశం పాటుపడి సాధించిన స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని సాధించినదని మా చిన్నతనంలో ఆఫ్రికనులను ప్రజాస్వామ్యాన్ని బలపరిచేది లేక యూరోపియనుల ప్రాబల్యాన్ని బలపరిచేదా కెన్యాలోని భారతీయులు నిర్ణయించుకొనవలసిన సమయం ఆసన్నమైనదని కెన్యా జాతీయవాది నాయకుడు అఖిలఆఫ్రికా ప్రజల పరామర్శకు అధ్యక్షుడు అయిన శ్రీ టామ్ మబోయా చెప్పారు.

భారతీయసంస్థ ఆర్యసమాజ్ 56 వ వార్షికోత్సవసందర్భంలో శ్రీమబోయా ఇలా చెప్పారు: "భారతీయులు ఇష్టపడితే మేము నిరాకరిస్తున్నాము. అయితే సంపూర్ణము నిజమైన ప్రజాస్వామ్యాన్ని అమలులోనికి తీసుకొనిరావడానికి సంసిద్ధంగా ఉన్నాము. మీరు (భారతీయులు), మేము చేతులు కలిపి కృషి చేయాలని ఉన్నది.

"ఆసియా చరిత్రదృష్ట్యా ఈ దేశంలోని ఆసియావాసులు ఆఫ్రికనులతో చేరి మానవస్వాతంత్ర్యాలకొరకు ఆఫ్రికనులు సాగిస్తున్న పోరాటాన్ని బలపరచవలసి ఉన్నది."

"అన్నిపాస్తులు విద్య లేకపోయినా ఆఫ్రికనులకు సమానమైన పౌరస్వత్వం ఇవ్వకతప్పదు."

"అధిక సంఖ్యాకులను ఉపేక్షించడానికి వీలులేదు."

దక్షిణాఫ్రికా పరకుల బహిష్కరణోద్యమంలోపాల్గొనమని శ్రీమబోయా ఆసియావాసులకు విజ్ఞప్తిచేశారు.

ప్రత్యేకమైన పాఠశాలలు భారతీయులు కోరడంలేదని, ఇకముందు కూడా ఆఫ్రికనులతో ఒకటిగా ఉండగలరన లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ జె. సి. యమ్. జాజరత్ చెప్పారు.

తాతా ఉక్కుసంస్థ కొత్త వాటాలకు అనుమతి

బొంబాయి, ఆగస్టు 4: సాధారణ వాటాలు, ప్రిఫరెన్స్ వాటాలు జారీ చేయడానికి పెట్టుబడుల కంట్రోలర్ అనుమతించారని తాతా ఐరన్, స్టీల్ కంపెనీ(టిస్కో) నేడు ప్రకటించింది.

ఈ సంస్థ 75 రూపాయల విలువగలిగిన సాధారణ వాటాలు 6,18,872,100 రూపాయల విలువగలిగిన 7½ శాతం 'ఎ' రకం రెండవ ప్రిఫరెన్స్ వాటాలు 8,75,000 జారీచేయనుంది. వాటిని తీసుకొనివారు అంతే మొత్తం (పార్) చెల్లించవలసి ఉంటుంది.

ఈ వాటాలు జారీ చేయడంతో ఇనుము ఉక్కుసంస్థ మూలధనం 30,86,22,100 రూపాయలనుంచి 39,25,00,000 రూపాయలకు పెరుగుతుంది.

దీనితో ఈ సంస్థ సాధారణ వాటాల సంఖ్య 30,81,628 నుంచి 87 లక్షలకు, 7½ శాతం రెండవ ప్రిఫరెన్స్ వాటాల సంఖ్య ఏడు లక్షలనుంచి 10,75,000 కు పెరుగుతుంది. ఆరు శాతం మొదటి ప్రిఫరెన్స్ వాటాల సంఖ్య 50 వేలు. దానిలో మార్పు ఉండదు.

సెప్టెంబరు 2 వ తేదీని జరిగే వాటాదారుల సాధారణ సమావేశం ఈ వాటాలు జారీ చేయడాన్ని ఆమోదించవచ్చు.

తాతాసంస్థలో ఉక్కు ఉత్పత్తి పెరుగుదల

బొంబాయి, ఆగస్టు 4: తాతా ఇనుము ఉక్కు సంస్థ (టిస్కో)కు చెందిన జమ్‌షెడ్‌పూర్ కర్మాగారంలో ఉక్కు ఉత్పత్తి జూలైలో 10,400 టన్నులు మేరకు పెరిగినది. జూన్‌లో 84,100 టన్నుల ఉక్కు, జూలైలో 94,500 టన్నుల ఉక్కు ఉత్పత్తి అయినది. ఇది విక్రయించదగిన ఉక్కు.

జూలైలో ఉత్పత్తి అన్నివిధాలా మెరుగుగా ఉన్నది. జూన్‌లో సెమి ఫినిష్డ్ ఉక్కు 81,700 టన్నులు, ఫినిష్డ్ ఉక్కు 56,400 టన్నులు ఉత్పత్తి కాగా జూలైలో 41,600 టన్నుల సెమిఫినిష్డ్ ఉక్కు, 56,900 టన్నుల ఫినిష్డ్ ఉక్కు ఉత్పత్తి అయినది. జూన్‌లో 1,15,700 టన్నుల 'పిగ్ ఐరన్', 1,14,800 టన్నుల ఉక్కు కడ్డీలు (ఇన్‌గాట్స్) ఉత్పత్తికాగా జూలైలో 1,25,000 టన్నుల పిగ్ ఐరన్, 1,21,100 టన్నుల ఉక్కు కడ్డీలు తయారుఅయినవి.

ప్రపంచ యువజన ఉత్సవం

అమెరికా ప్రతినిధివర్గం నిష్క్రమణ

రియాన్నా, ఆగస్టు 4: ఇక్కడ జరుగుతున్న ప్రపంచ యువజన ఉత్సవంనుంచి అమెరికా ప్రతినిధివర్గం నిష్క్రమించారు.

ఈ పుత్సవం అప్రజాస్వామికంగా వుందనిబట్టి, ఇదంతా మా సమని నేలలజబేతి మునిష్క్రమిస్తున్నట్లువారు ప్రకటించారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 5: పాకిస్తానీ ప్రభుత్వాలలో అన్ని రకాల్లలోను సంబంధాలు నిషేధించి, టూరిస్టులు అమలు జరుగుతున్నదని ఆఫీసర్లు ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ఈవేళ లోక్‌సభలో ప్రకటించారు.



పాకిస్తాన్ ఆర్థికమంత్రి శ్రీ యం. బోగుబీ, రాజఘాట్ వద్దగల మహాత్మా గాంధి సమాధిమీద పుష్పగుచ్ఛాన్ని ఉంచుతున్నారు. పాకిస్తాన్ హైకమీషనర్ డా॥ ఓమర్ హుసేన్ మాలిక్ సమీపాన చిత్రంలో చూపబడ్డారు.

ప్రభుత్వ విధానంపై 'తిరుగుబాటే మా లక్ష్యం'

స్వతంత్రపార్టీ ఆశయాలపై రాజాజీ

అహమ్మదాబాద్, ఆగస్టు 4: స్వతంత్రపార్టీ రూపంలో తాము ప్రారంభించిన ఉద్యమం ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై తిరుగుబాటేనని శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి ఇవ్వాళ ఇక్కడి అన్నారు.

సమస్యలు ప్రయోజనాలను కాపాడటానికి ఈ స్వతంత్రపార్టీ ఏర్పడిందనే మాట అబద్ధమనీ, అట్లా ఎవరన్నా అంటే అది పచ్చి మోసమనీ కూడా శ్రీ ఆచారి అన్నారు.

శ్రీ ఆచారి, శ్రీరంగా పెద్ద బహిరంగ సభలో తమ పార్టీ ఎందుకు ఏర్పడిందీ వివరించారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కోరేవారంతా తమ పార్టీలో చేరాలని కోరారు.

శ్రీ ఆచారి ఇట్లా అన్నారు: నేను నిజంగా ధనికులూ, దరిద్రులూ అందరి కోసం పనిచేస్తున్నాను. అన్ని వర్గాల వారికీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించేందుకే ఈ ఉద్యమం ప్రారంభమయింది. పేదల మేలుకోసం ఇన్కమ్ పెట్టటానికి భాగ్యవంతులు డబ్బు ఇవ్వాలని నే నడనేమాట నిజమే. ఉద్యమం కోసం డబ్బు ఇవ్వగలిగినవాళ్ళదగ్గిరకు పోకపోగా నే ఎట్లా?

ఈ ఉద్యమం, 'స్వరాజ్యం'కోసం గాంధీజీ ప్రారంభించిన ఉద్యమం వంటిది. రైతుల భూములూ, కుటుంబాలూ నాశనమయే పరిస్థితి వచ్చింది నిత్యం తిగా జరిగిపోవలసిన నిత్యజీవితం మీద నిర్బంధాలు తెచ్చి పెడుతోంది ప్రభుత్వం. ఈ కష్టనిష్ఠురాలనుంచి చెడ్డుకునవచ్చింది స్వతంత్ర పార్టీ. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఇట్లాగే కొనసాగనిస్తే కుటుంబజీవనంలో ప్రతి పనీ మీదా నిర్బంధం వచ్చిపడుతుంది.

ఈ పార్టీ పెట్టటానికి నిశ్చయించేందుకు ముందు చాలా కాలం ఆగి చూశాను. దేశం సర్వనాశనం అయిపోకుండా కాపాడేందుకు ఇదొక్కటే మార్గం అని గట్టిగా నమ్మకం కుదిరినప్పుడే ఈ పార్టీని పెట్టాను. ప్రభుత్వం కమ్యూనిస్ట్ దేశాలను అనుకరిస్తూ అవలంబించిన విధానాలను విస్తరించి నన్నకడుగు వేసిన తక్షణం నేను ఈ ఉద్యమంనుంచి విరమించుకొంటాను. కాంగ్రెస్ పక్షమూ, ప్రభుత్వమూ ఆ విధానాల విషయంలో చాలాదూరంయుంగుకుపోళ్ళిపోయాయి. ఇప్పుడు వాటిని విస్తరించలేవు.

కాని కాంగ్రెసువాళ్ళకులకు ధైర్యసాహసాలుంటే ఇప్పుడుకూడా తప్పులు దొప్పుకుని ప్రజలకు విలయినంతి ఎక్కువ స్వేచ్ఛనిచ్చే విధానాన్ని అవలంబించి, ఈ రొంపిలోనుంచి బయటపడవచ్చు. ప్రజలు మంచివాళ్ళూ, నమ్మదగినవాళ్ళూ అనే భావం ప్రభుత్వానికి లేకపోయేవుంది. అందరినీ బలవంతంగా ఒక పద్ధతిలో నడిపించాలని ప్రభుత్వం తలస్తోంది.

ప్రభుత్వం అరువు సొమ్ముమైనంతి తక్కువ వుండాలనీ తమకు సొమ్ముమైనంతి ఎక్కువ స్వేచ్ఛవుండాలనీ వాళ్ళకోరుకోవడం ప్రజలు కోరుతారని నా నమ్మకం. శాస్త్రాలు, పురాణాలూ, సత్పురుషుల్లు స్వతంత్రంగా వచ్చిన జాతీయోద్యమం ప్రజలకు వుంది. వాళ్ళకి ఒకరి అదుపాజ్ఞలు అక్కర్లేదు. మనం జంలో అత్మ ఏయ మనవంటేని కొద్ది మందికి బయటి అదుపాజ్ఞలు అవసరం. కాని ఇటీవలి ధోరణులూ నే ప్రజలందరి మీదా కఠిన నిర్బంధాలు పెట్టటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు కనపడుతోంది. ఇట్లా ప్రజల జీవితాలను ప్రభుత్వం దిగ్బంధం చేసివేసే ధోరణి కమ్యూనిస్టు దేశాలలో ఉత్పన్నమయింది. మన ప్రాచీనఋషుల సహప్రబోధాలకూ, మన సర్వ సంప్రదాయాలకూ విరుద్ధంగా, వాటిని అలక్ష్యంచేసి, ఆ నివాసులకూ, అర్థానికీ అధికవిలువ తెచ్చిపెట్టటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

ఏతావతాధర్మాన్నీ, ఆముష్మికవిలువలనూ పునరుద్ధరించటమే స్వతంత్రపార్టీ లక్ష్యం. అందుకనే నేను మన ప్రాచీన ఋషులు అశిస్సులను అర్థిస్తున్నాను.

సహకార సిద్ధాంతం

పిమ్మట శ్రీ ఆచారి, సహకార సిద్ధాంతాన్ని ప్రభుత్వం ఒక విధానంగా పెట్టకోవటాన్ని ఏమగ్గనూ ఇట్లా అన్నారు: ఈ విధానం విఫలమయితే దేశానికి మేలు జరుగుతుంది. ఈ విధానాన్ని అమలు జరపటంలో, ఏదో ఉడ్డ వేటుగా, ప్రభుత్వం కృతకృత్యులయారా వారు పెంపొందించి తలిచే ఆహారఉత్పత్తి జరగనే జరగదు.

ఆహారోత్పత్తిని పెంపొందించటానికి ప్రభుత్వం చాలా తెలివితక్కువ పని చేస్తోంది. కష్టపడి పనిచేసేవాళ్ళినూ, సామర్థులనూ అందరినీ కలిపి కడిగేసే ప్రతివాడూ రెండోవాడు పనిచేసేదాకా ఆగుతాడు. ఫలితం—ప్రయత్నమూ వుండదు, పంటా వుండదు.

ఓపిక లేక తెరపక వుండదు

మనదేశంలో ప్రజలకు అత్యంతి ముఖ్యం అయినది పరిపతి పరిపతి పుట్టటానికి భూమే అనాదినుంచీ ఉత్తమమయిన హామీగా వుంటూవచ్చింది. రైతుకు అధ్యామిలేకుండా పోతే అతడు అడుక్కుతినవలసిందే. అతనికి కొన్నికారణములకు ఎవ్వరూ దిమ్మడీ అప్పు ఇవ్వరు.

సహకారసిద్ధాంతం ప్రవేశపెట్టటంతో ప్రభుత్వం తృప్తపడిందనటం లేదు. వర్తకాన్ని స్వాధీనం చేసుకోవాలనికూడా చూస్తోంది దానిలో ఎంతో ప్రమాదం వుంది. ఆఫీసు వ్యవహారాలే ఎంతో అసమర్థంగా జరుగుతున్నాయో మనకు తెలుసు. ఆ అసమర్థత వర్తకంలోకి కూడా వస్తుంది. ఇన్నాళ్ళూ వర్తకాన్ని వంశపారంపర్యంగా చేసుకొనేవారు అత్యుత్తమంగా నిర్వహిస్తున్నారు.

దేశ సౌభాగ్యం పెంపొందేది పోటీ, ధైర్యాలవల్ల. బలహీనులు కొనుగు, కొనిగుడ్డుపనవలసితూ ప్రభుత్వం ఈ బలహీనతేపి ధోరణిలో చాలా దూరం నుంగుకు నెళ్ళిపోయింది. ఇప్పుడు మనం వెనక్కి మళ్లింపలేము. మెడకు బండకట్టుకొని నీళ్ళలో పురికినవానిని పైకితీసి గట్టిగా వుంచగలమా?

'చిన్నవాళ్ళు నడుంకట్టాలి'

చివరకు శ్రీఆచారి ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవటానికి చినవాళ్ళు నడుంకట్టాలనీ, ఇది సుశిక్షితవాళ్ళ వుద్యమం కాదనీ, అయితే బుద్ధిమంతులు వలె వున్నవాళ్లు పెద్దవాళ్లి సలహా తీసుకోవాలనీ అన్నారు.

స్వేచ్ఛకూ మతానికీ ప్రమాదం

శ్రీ రంగా ప్రసంగిస్తూ ప్రజల తెలతలకు నిరంకుశాధికారంనుంచి విముక్తి కలిగించేందుకు ప్రారంభమైన ఈ ఉద్యమంలో విరివిగా చేరి, ఈపార్టీని బలపరచాలని గుజరాతీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇది అరాజకం కోరేవారి పార్టీ కాదనీ, న్యాయము, స్వేచ్ఛవుండే పాంథిక వ్యవస్థ ఏర్పడాలనే ఈపార్టీలోనివారు కోరుతారనీ, ప్రజల స్వేచ్ఛకూ, మతానికి నష్టపడుతున్నంతి ప్రమాదం ఎన్నడూలేదనీ కూడా ఆయన అన్నారు.

'నెహ్రూ అంటే భయం'

అహమ్మదాబాద్, ఆగస్టు 4: వనుకటికాలంలో తిల్లిదండ్రులు, తమ యిష్టానుసారం మేలగట్లు, పిల్లలను భయపెట్టేవి; కాని ప్రధాని నెహ్రూ, ప్రభుత్వమూకూడా యిప్పుడు వ్యవహరిస్తున్నారని, స్వతంత్రపార్టీ వ్యవస్థాపకులు శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి నేడు విమర్శించారు. ఈ వైఖరికి పరిశీలనగుర్తుగా ఎక్కడైతే లేకపోయినప్పుడు, అయినప్పటికీ దాష్టీకం దాష్టీకమే అని వివరించారు.

విలువంతఎక్కువగా స్వేచ్ఛ తక్కువగా ప్రభుత్వము యొక్క ప్రధానసిద్ధాంతమని గుజరాత్ విశ్వవిద్యాలయానికి చెందిన సాంఘిక శాస్త్రాల పాఠశాల విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రాజగోపాలాచారి విశదీకరించారు. ప్రభుత్వం తమను విశ్వసిస్తున్నట్లు, తక్కువగా పరిపాలిస్తున్నట్లు ప్రజలకు అనుభూతి కలగాలన్నారు.

"నెనుకటి రోజుల్లో శ్రీ నెహ్రూను చూచి మేము భయపడలేదు. కానీ యిప్పుడు స్వరాజ్యం ఉన్నప్పటికీ ఆయన అంటే భయంగా ఉంది. శ్రీ నెహ్రూకు కోపం వస్తుందేమోనన్న భావంతో చాలా మంది మాలో చేరటానికిగానీ, మాకు డబ్బు యివ్వటానికిగానీ భయపడుతున్నారు. ఈ భయమే గనక లేకపోయి ఉంటే, స్వతంత్రపార్టీకి దాదాపు ఒక పెద్ద కోటాన్ని సేకరించి ఉండేవాణ్ణి.

ప్రస్తుత ప్రభుత్వాన్ని అగుపుగుపెట్టటానికి, విశేషించి యీ ప్రభుత్వాన్ని పడగొట్టి యింకో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి యీ కొత్తపార్టీ ఉద్భవిస్తున్నది" అని రాజాజీ పల్లడించారు.

బాగా అభివృద్ధి సాధించిన పాశ్చాత్య దేశాలను అనుకరించటం ద్వారా కాకుండా, మతిప్రధానమైన ధర్మమార్గాలలో అనగారిన జీవితంలో మధ్యమార్గమైన సౌఖ్యం అభివృద్ధిస్తుందని లోకానికంతటికీ యిప్పుడు తమకు విశ్వాసం జనించిందని, తమకు, శ్రీ యస్. జి. రంగాకు, అహమ్మదాబాద్ దక్షిణాత్య సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రాజగోపాలాచారి స్పష్టం చేశారు.

గ్రామోద్యోగుల వారసత్వపు పద్ధతి

రద్దుకు మైసూరులో త్వరలో శాసనం

బెంగుళూరు, ఆగస్టు 4: గ్రామోద్యోగుల వంశపారంపర్య నియామకపు పద్ధతి రద్దుకు సంబంధించిన బిల్లు వచ్చే సమావేశంలో ప్రవేశపెడతామని రెవెన్యూమంత్రి శ్రీ కడిదాల్ మంజప్ప నేడు శాసనసభలో చెప్పారు.

ఇలా ఉద్యోగాలు పోయేవారందరికీ పరిహారం చెల్లించే విషయం ఆలోచనలో ఉన్నదనీ, పరిస్థితే అర్హతగల అభ్యర్థులు గ్రామాలలో నియమించడం జరిగితే ఇప్పుడు తీసివేసే వారిలో అర్హులైన వారికి తిరిగి ఉద్యోగాలు లభించే అవకాశం ఉన్నదని తెలిపారు. (స్వ. వి.)

మైసూరులో చక్కెర పంపిణీ తిరు

బెంగుళూరు, ఆగస్టు 4: రోజురోజుకూ పెరిగిపోతున్న చక్కెరధరల ప్రస్తావన నేడు శాసన సభలో వచ్చింది చిల్లర ధరలు కొంచెం మాత్రమే పెరిగినట్లు ముఖ్యమంత్రి శ్రీ బి.డి. జెట్టి అంగీకరించారు. అయితే మైసూరు రాష్ట్రంలో వాడకానికి విడుదలయ్యే పంచదార కోటాలో ప్రజలకు చౌకధరకు లభించటానికి తీసుకున్న చర్యలను ఇలా వివరించారు: టోకు వ్యాపారులకు: 25% హోటళ్లు, ఇతర సంస్థలకు: 50% పేద, సామాన్య ప్రజలు కొనుక్కునే చౌకడిపోలకు. 25% (స్వ.వి.)

తిరువేంద్రంకు ఎన్నికల అధికారి

7 వ తేదినరాక

తిరువేంద్రం, ఆగస్టు 5: ఎన్నికల ప్రధాన కమిషనరు శ్రీ కె. వి. సుందరం ఈ 7 వ తేదీన ఇక్కడకు వచ్చి, వారం రోజులపాటు ఉంటారు.

ఓటర్ల జాబితాల సవరింపు కార్యక్రమం ఎంతవరకు సాగింది పరిశీలించి, మధ్యంతరపు ఎన్నికలు నిర్వహించేందుకు తీసుకోవలసిన చర్యలను గూర్చి వీరు రాష్ట్ర అధికారులతో చర్చిస్తారని తెలిసింది.

రాష్ట్ర పరిపాలనను వ్యాయత్తం చేసుకుంటూ రాష్ట్రపతి జారీచేసిన ప్రఖ్యాపనికలో, నూతన శాసన సభకు సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరగుతాయని రాష్ట్రపతి నిశ్చయం చేశారు.

పోలీసుశాఖలో కొత్త ఉద్యోగాలు

కేరళ ప్రభుత్వం చేత రద్దు

త్రివేంద్రం, ఆగస్టు 5: ఇటీవల రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితిదృష్ట్యా కమ్యూనిస్టు ప్రభుత్వం పోలీసుడిపార్టుమెంటులో సృష్టించిన కొన్ని కొత్త ఉద్యోగాలను రద్దుచేసున్నట్లు ప్రభుత్వ ప్రతి ధిద్వారా తెలుస్తున్నది.

శ్రీ యం. కృష్ణమీనన్ కిందటనుండి పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలుగా శ్రీ యస్. ఆర్. శ్రీనివాసఅయ్యర్ బాధ్యతలు తీసుకుంటున్నారు. శ్రీనివాస అయ్యర్ స్పెషల్ ఇన్‌స్పెక్టరు జనరలుగా మూల పూర్వపు ఉద్యోగంలోకి మారుతారు.

ఐదవ ఏట ఇంజనీరింగ్ కోర్సు

విశ్వవిద్యాలయాల ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 5: ఇంజనీరింగ్‌లో ఐదువేళ్ళ ఇంటిగ్రేటెడ్ కోర్సును ప్రారంభించడానికి చాలా విశ్వవిద్యాలయాలు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపాయని లోక్‌సభలో ఒకప్రశ్నకు, శాస్త్రపరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ సమాధానం చెప్పారు.

ఈ కోర్సును నాలుగు విశ్వవిద్యాలయాలు అప్పుడే ప్రారంభించాయనీ, బొంబాయి, ఆగ్రా విశ్వవిద్యాలయాలు ఇందుకు అంగీకరించలేదని కూడా ఆయన చెప్పారు.

లాయల్ బ్రదర్స్
గోల్డ్ అండ్ సిల్వరు జ్యూయలర్సు—రాజమండ్రి.
ప్రొప్రయిటరు:- పూసరాల పుల్లయ్య.
స్థాపితం:—1938 ఆగస్టు 7 తేది.
మా కంపెనీ యీ 21 సంవత్సరములనుండి మా కొత్తదాన్లు మా పుట్టు చూపుమన్న ఆదరాభిమానములకు మా హృదయపూర్వక నమస్కారములు
ఇట్లు,
పూసరాల పుల్లయ్య

అగ్నేయ ఆసియాలో మీ సరుకులు వెంటనే అమ్ముడుపోతవి
ఇప్పుడే పగుమతి చేయండి
అగ్నేయ ఆసియా దేశాలకు ఏ సరుకులు అవసరమో - అవే పరుకులు - అనగా కమవస్త్రాలు, వస్త్రాలు, తేయాకు, చేనేతగుడ్డలు, జేతివస్తువులు, సైకిళ్లు, బట్టలు మెషీన్లు, ఇంకా తయారయ్యే అనేక ఇతర పరుకులు మొదలైనవి ఇండియాలో ఉత్పత్తి అవుతాయి. ఇప్పుడు మీరు వాటిని ఎగుమతిచేస్తే వారు కొంటారు.
గొప్ప అవకాశమంతో అతి ప్రాముఖ్యమైన ఈ మార్కెటు గురించి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్‌వారు ప్రత్యేక పరిశీలన జరిపారు. అంతాంతరాలలో అనేకవోళ్ల ఉన్న మా బ్రాంచీలు, ఏజెంట్లు, కరెస్పాండెంట్లు, అవుతి కప్పుడు మీకు సలహా ఇస్తూ సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్, మదరాసు.
IOB
బ్రాంచీలు: బొంబాయి, మద్రాసు, కలకత్తా, న్యూఢిల్లీ, హైదరాబాద్
ఇంకనూ దక్షిణ ఇండియా అంతటా
ఓవర్‌సీస్ బ్రాంచీలు: రంగూన్, కొలంబో, ఎపో, కౌలాలంపూర్, పెనాంగ్, సింగపూర్, మలాకా, బాంగ్‌కాక్, హాంగ్‌కాంగ్
వివరములకు వేకెండ్లు, కరస్పాండెంట్లు కలరు
పం. సిహ. కుత్తయ్య చెట్టియార్ పి. పి. దొరైస్వామి ఐయర్ కే. పేరుమాళ్





గంటల పంచాంగం

విశాఖపట్నం వం॥ శ్రావణ శు॥ తృతీయ
1959 వం॥ ఆగస్టు 7 శుక్రవారం
శు॥ తృతీయ 18-16 పూర్వ 17 48
సూర్యోదయం 24-46 ఉ 2 20 కు.
శు॥ చతుర్థి ఆగస్టు 8 శనివారం
శు॥ చతుర్థి 17-0 ఉ 17-18
సూర్యోదయం 1-20 ఉ 2 58 కు

ఆంధ్రపత్రిక
ఉదయమున మొదలిందికి
దేశదేశ యుద్ధవార్తలు తన మనసంతటి కగిన ప్రొద్దుటి పని పేపరువిని
కడుపునిండిన పత్రికవర పత్రికలు నెల్లన్
(మహాభారతము)

విశాఖపట్నం వం॥ శ్రావణ శు॥ తృతీయ
శుక్రవారం

వరదల నిరోధం

ఇటీవల సంభవించిన వరదల బీభత్సంపై రాష్ట్ర ఉభయ శాసనసభలలో సుదీర్ఘమైన చర్చ జరిగింది. సభ్యులు నిర్మాణాత్మకంగా తమ అభిప్రాయాలు ప్రకటించి చర్చకు ఒకవిధమైన సమగ్రత్వం సాధింపగలిగారు. ఈ పరిణామానికి ఇప్పటివరకు వరద ప్రమాదం సంభవించింది పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో వేర్వేరుగా సభాపతి చర్చలో పాల్గొనే అవకాశాన్ని ఈ జిల్లాల ప్రతినిధులకు మాత్రమే పరిమితం చేశారు, తెలివిగా, మిగతా జిల్లాల సభ్యులలో కొందరైనా తమ బాధలుకూడా చెప్పుకుని తృప్తి పడజేశారు. ఏది ఏమైనప్పటికి గత సంవత్సరపు వరద బీభత్సం ఏడుకొండలవంతు శ్రీకాకుళం, విశాఖ జిల్లాల మైదాని, ఇప్పుడు పశ్చిమగోదావరి కృష్ణాలదైంది. తదనుగుణంగా కనీసం ప్రతి జిల్లాకు ఒకసారి ఏనో కొన్ని జిల్లాలకు వరదలవల్ల విపరీతనష్టం తప్పదేమో.

